శ్రేణుల్లో నూతనోత్సాహం

సిద్ధంకు ఏలూరు నుంచి భారీగా తరలిన జనం



సిద్ధం సభా వేదికపై నుంచి వైఎస్సార్‌ సీపీ శ్రేణులు, అభిమానులకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి

ఏలూరు టౌన్‌ : 'సిద్ధం' ఎన్నికల సన్నాహక సభకు జన సునామి పోటెత్తింది. వెల్లువలా తరలివస్తున్న ప్రజాకెరటాల తాకిడితో సభ కిక్కిరిసిపోయింది. తమ జనహృదయ నేత, ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు వైఎస్సార్‌ సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు లక్షలాదిగా తరలివచ్చారు. అటు రాజమహేంద్రవరం, ఇటు విజయవాడ జాతీయ రహదారులు వాహనాలతో నిండిపోయాయి. సిద్ధం సభా ప్రాంగణం ఇసుకేస్తే రాలనంత జనంతో.. జై జగన్‌.. జైజై జగన్‌ నినాదాల హోరుతో.. కార్యకర్తల కరతాళ ధ్వనులతో.. సీఎం.. సీఎం... అంటూ ఉర్రూతలూగిస్తూ ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టించేలా.. యువత విజయ నాదం చేసింది.

ఉత్సాహంగా..

ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని సారథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సిద్ధం సభకు వైఎస్సార్‌సీపీ క్యాడర్‌ తరలివెళ్లింది. ఏలూరు నియోజకవర్గం నుంచి వందల బస్సులు, కార్లు, మోటారు సైకిళ్లపై ఉత్సాహంగా సభకు హాజరయ్యారు. ఏలూరు 50 డివిజన్ల నుంచి కార్పొరేటర్లు, పార్టీ ఇన్‌చార్జీల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, అభిమానులంతా సభకు వెళ్లారు.

వెల్లువెత్తిన అభిమానం

'సిద్ధం' సభకు ఏలూరు నగరానికి చెందిన వైఎస్సార్‌ సీపీ కార్యకర్తలు కేరింతలు కొడుతూ ఉత్సాహంగా హాజరయ్యారు. సిద్ధం ప్లకార్డులు, పార్టీ జెండాలు, తలకు కట్టుకుని జై జగన్‌ నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఏలూరు నియోజకవర్గానికి చెందిన ఇడా చైర్మన్‌ బొద్దాని శ్రీనివాస్‌, రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్‌పర్సన్‌ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, వైఎస్సార్‌ సీపీ జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, తుమరాడ స్రవంతి, డిప్యూటీ మేయర్‌ గుడిదేశి శ్రీనివాస్‌, నూకపెయ్యి సుధీర్‌ బాబు, సుంకర చంద్రశేఖర్‌, ఏఎంసీ చైర్మన్‌ నెరుసు చిరంజీవులు, ఎస్సీ సెల్‌ నగర అధ్యక్షుడు పాలిమేర దాసు, యువజన నాయకులు నిడుకొండ నరేంద్ర, కార్పొరేటర్ల ఆధ్వర్యంలో భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారు.

కటౌట్లతో కళకళ

సిద్ధం సభా ప్రాంగణం వద్ద సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌ కుమార్‌ భారీ కటౌట్‌లు ఏర్పాటు చేశారు. సిద్ధం పేరుతో ఏర్పాటు చేసిన కటౌట్‌లు, ఫ్లెక్సీలు, పార్టీ జెండాలతో నగరంలోని రోడ్లు నిండిపోయాయి.

సిద్ధం సభకు పోటెత్తిన కొల్లేరు ప్రజలు

ఏలూరు రూరల్‌: ఏలూరు రూరల్‌ మల్కాపురం పరిధిలో శనివారం ఏర్పాటుచేసిన సిద్ధం సభకు కొల్లేరు గ్రామాల ప్రజలు పోటెత్తారు. ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో పలు గ్రామాల పెద్దలు, వైఎస్సార్‌ సీపీ నాయకులు, అభిమానులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు తరలివెళ్లారు. పార్టీ కోటేశ్వరదుర్గాపురం నాయకుడు వర్రీ నారాయణరావు నేతృత్వంలో రెండు బస్సుల్లో సుమారు 120 మంది సభకు వెళ్లారు. మొండికోడు సర్పంచ్‌ వేజెళ్ల గోపాలకృష్ణరాజు, గుడివాకలంక ప్రజలు మాజీ ఎంపీపీ జయమంగళ రామారావు ఆధ్వర్యంలో, పైడిచింతపాడు, ప్రత్తికోళ్లలంక ప్రజలు వడ్డి కార్పొరేషన్‌ చైర్మన్‌ ముంగర సంజీవ్‌కుమార్‌ ఆధ్వర్యంలో సభకు తరలివెళ్లారు. గుడిపూడి రఘు, బొల్లిముంత రాము, నరహరిశెట్టి రాధాకృష్ణ, మండల కొండలరావు, తేరా ఆనంద్‌ ఆధ్వర్యంలో చాటపర్రు, జాలిపూడి, మాదేపల్లి, శ్రీపర్రు గ్రామాలకు చెందిన మహిళలు, పురుషులు, పార్టీ అభిమానులు బస్సుల్లో చేరుకున్నారు.

సీఎం జగన్‌కే జనం మద్దతు

వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని 15వ డివిజన్‌ కార్పొరేటర్‌ తంగెళ్ల రాము అన్నారు. శనివారం తన డివిజన్‌ ప్రజలతో కలిసి ఆయన సిద్ధం సభకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానేతలు ఎన్టీఆర్‌, వైఎస్సార్‌ తర్వాత అంతటి ప్రజాదరణ చూరుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. జగన్‌ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పొందిన ప్రజలు స్వచ్ఛందంగా సిద్ధం సభకు తరలివెళ్లారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌ సీపీని ప్రజలు మరోసారి గెలిపిస్తారని చెప్పారు. ఏలూరు నగరాన్ని అభివృద్ధి బాట పట్టించిన ఎమ్మెల్యే నానికి విజయం కట్టబెడతారని వివరించారు.



సభలో కేరింతలు కొడుతున్న వైఎస్సార్‌సీపీ అభిమానులు



పార్టీ నేతలతో వైఎస్సార్‌ సీపీ క్లస్టర్‌-1 అధ్యక్షుడు మంచెం మైబాబు



43వ డివిజన్‌లో కార్పొరేటర్‌ రాజేశ్వరి ఆధ్వర్యంలో సిద్ధం సభకు వెళుతున్న పార్టీ క్యాడర్‌



కార్పొరేటర్‌ రాము ఆధ్వర్యంలో సిద్ధం సభకు వెళుతున్న 15వ డివిజన్‌ ప్రజలు



42వ డివిజన్‌లో వైఎస్సార్‌ సీపీ క్లస్టర్‌-2 అధ్యక్షుడు మంచెం మైబాబు, మహిళా అధ్యక్షురాలు తుమరాడ స్రవంతి ఆధ్వర్యంలో సిద్ధం సభకు తరలివెళ్తున్న శ్రేణులు



13వ డివిజన్‌లో పార్టీ యువజన నాయకులు నిడకొండ నరేంద్ర ఆధ్వర్యంలో సిద్ధం సభకు తరలిన పార్టీ కార్యకర్తలు



7వ డివిజన్‌లో రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్‌ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు

సీఎం జగన్‌ను కలిసిన ఎంపీ, జెడ్పీ చైర్‌పర్సన్‌





హెలీప్యాడ్‌ వద్ద సీఎం జగన్‌తో ఎంపీ శ్రీధర్‌, జగన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్‌ పద్మశ్రీ

ఏలూరు టౌన్‌: ఏలూరు జిల్లా దెందులూరు సహారా గ్రౌండ్స్‌లో సిద్ధం ఎన్నికల సన్నాహక భారీ బహిరంగ సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని హెలీప్యాడ్‌ వద్ద ఎంపీ కోటగిరి శ్రీధర్‌ మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం జగన్‌కు జెడ్పీ చైర్‌పర్సన్‌ ఘంటా పద్మశ్రీ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సిద్ధం సభను విజయవంతం చేసిన వైఎస్సార్‌ సీపీ శ్రేణులు, అభిమానులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

జగన్‌ కటౌట్‌తో సెల్ఫీకి క్యూ

ఏలూరు టౌన్‌ : కంటెంట్‌ ఉన్నోడికి కటౌట్‌ చాలన్న సినిమా డైలాగ్‌ ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి అచ్చుగుద్దినట్టు సరిపోతుంది. రాజకీయ రణరంగంలో సరికొత్త ట్రెండ్‌ సెట్టర్‌గా నిలుస్తోన్న సీఎం జగన్‌పై జనం తమ అభిమాన్ని నిరూపించుకున్నారు. ఏలూరు జిల్లా దెందులూరు సహారా గ్రౌండ్స్‌లో సిద్ధం భారీ బహిరంగ సభకు వైఎస్సార్‌ సీపీ అభిమానులు, శ్రేణులు లక్షలాదిగా తరలివచ్చారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీఎం జగన్‌ సెల్ఫీ పాయింట్‌ వద్ద సెల్ఫీ దిగేందుకు క్యూ కట్టారు. మహిళలు, వృద్ధులు, యువత అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ కటౌట్‌తో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు. ఉత్సాహంగా ఫొటోలు తీసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. సభలో జగన్‌ కటౌట్‌ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



సీఎం జగన్‌ సిద్ధం కటౌట్‌ వద్ద సెల్ఫీలకు ఎగబడుతున్న అభిమానులు



జగన్‌ కటౌట్‌ వద్ద ఉత్సాహంగా అభిమానులు

క్లుప్తంగా

పొగమంచులో వాహన వేగం తగ్గించాలి



మాట్లాడుతున్న ఏఎంవీఐ సురేష్‌బాబు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): పొగమంచులో ప్రయాణించేటప్పుడు వాహనం వేగం తగ్గించి, హెడ్‌ లైట్లను తక్కువ కాంతి వచ్చే మోడ్లో ఉంచడం, వాహనాల మధ్య సురక్షిత దూరం ఉండే విధంగా చూసుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అసిస్టెంట్‌ మోటార్‌ వెహికల్స్‌ ఇన్‌స్పెక్టర్‌ వై.సురేష్‌బాబు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉప రవాణా కమిషనర్‌ ఎస్‌ శాంతకుమారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక పాతబస్టాండు వద్ద మ్యాక్సీ క్యాబ్‌ యూనియన్‌ డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ రాత్రి వేళలు, వర్షం కురిసే సమయాల్లో వాహనాలు నడిపేటప్పుడు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భద్రత నియమాలు ప్రతిఒక్కరూ పాటిస్తేనే ప్రమాదాలను అరికట్టగలమని చెప్పారు. కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, మ్యాక్సీ క్యాబ్‌ డ్రైవర్లు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి



సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ప్రజల్లో పఠనాసక్తిని పెంచేలా జిల్లాలోని గ్రంథాలయాల్లో సదుపాయాలను ఆధునీకరించాల్సిన ఆవశ్యకత ఉందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్‌ చీర్ల పద్మశ్రీ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయం సంస్థ సర్వసభ్య సమావేశాన్ని పద్మశ్రీ అధ్యక్షతన నిర్వహించారు. 2023-24కి సవరించిన బడ్జెట్‌ అంచనాలు ఆమోదించడంతో పాటు 2024-25కి బడ్జెట్‌ అంచనాలు ప్రతిపాదనలపై చర్చించి గ్రంథాలయ సంస్థ సభ్యులు ఆమోదించారు. వివిధ ప్రభుత్వ గ్రాంట్లు, గ్రంథాలయ సెస్‌ నిధులతో పుస్తకాలు, పత్రికల కొనుగోళ్లు, శాఖా గ్రంథాలయాల భవనాలకు మరమ్మతులు, అద్దెల చెల్లింపు, సిబ్బంది జీతభత్యాలు తదితర పద్దుల కింద అంచనాలతో ప్రతిపాదనలను రూపొందిచారు. గ్రంథాలయాల అభివృద్ధిపై చర్చించారు. అనంతరం పద్మశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజలకు పఠనాసక్తిని పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్‌ బాబు మాట్లాడుతూ 2024-25 అంచనా బడ్జెట్‌ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపుతామన్నారు. విద్యాశాఖ, పంచాయతీ, వయోజన విద్య, సమాచార పౌర సంబంధాల శాఖ, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	32	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	16	చిక్కుడు కాయలు	24
వంకాయలు (కాంతులు)	24	చామదుంపలు	34
వంకాయలు (తెలుపు)	32	ములక్కాడలు	10-12
బెండకాయలు	52	కంద	64
పచ్చిమిర్చి	34	బీట్‌రూట్‌	36
కాకర కాయలు	48	కీరా దోస	30
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్‌	60
బీరకాయలు (పందిరి)	--	అల్లం	120
క్యాబేజీ	20	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్‌	36	పాలకూర	10
దొండకాయలు	40	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	20-25	గోంగూర	08
గోరుచిక్కుడు	34	పుదీనా	05
దోసకాయలు	30	బఠాణి	--
ఆనబకాయ (1)	20-25	క్యాప్సికమ్‌	70
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	36

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్‌ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్‌ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	26
ఏలూరు -బీహెచ్‌ఈఎల్‌ (అమరావతి)	22.00	28
ఏలూరు - బీహెచ్‌ఈఎల్‌ (అమరావతి)	22.30	44
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	33

సూపర్‌ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్‌ నంబర్‌	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్‌	21.45	4820	08
ఏలూరు -బీహెచ్‌ఈఎల్‌ వయా కే.కోట	19.30	4796	01
ఏలూరు -బీహెచ్‌ఈఎల్‌ వయా రామచంద్రపురం	19.45	4798	15
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	22
ఏలూరు -ఈసీఐఎల్‌	22.30	4814	07
ఏలూరు -బీహెచ్‌ఈఎల్‌	08.00	4794	--
ఏలూరు - బీహెచ్‌ఈఎల్‌	22.15	34820	--
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	--
ఏలూరు -తిరుపతి	16.00	4830	35

డిజిటల్‌ విద్యాబోధన చేయాలి



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న డీఈఓ శ్యామ్‌సుందర్‌

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్‌ విద్యను ప్రవేశపెట్టి, పరికరాలు సరఫరా చేసిన నేపథ్యంలో ఉపాధ్యాయులు డిజిటల్‌ విద్యాబోధన చేయాలని ఏలూరు డీఈఓ పి.శ్యామ్‌సుందర్‌ సూచించారు. జిల్లాలోని గణిత, భౌతిక, రసాయన శాస్త్రం, జీవ శాస్త్ర ఉపాధ్యాయులకు ఐసీటీ శిక్షణ కార్యక్రమం ఈనెల 2న ప్రారంభం కాగా.. శనివారం శిక్షణ తీరును ఆయన పరిశీలించారు. ఏలూరు సుబ్బమ్మ దేవి మున్సిపల్‌ ఉన్నత పాఠశాల, గాంధీనగర్‌ మున్సిపల్‌ ఉన్నత పాఠశాల, జంగారెడ్డిగూడెం జిల్లాపరిషత్‌ బాలుర ఉన్నత పాఠశాల, నూజివీడు జిల్లాపరిషత్‌ బాలుర ఉన్నత పాఠశాలల్లో ఈనెల 5 వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. డిజిటల్‌ విద్యాబోధనలో పలు అంశాలను ఉపాధ్యాయులకు వివరించారు. కోట్లాది రూపాయలతో విద్యార్థులకు అందించిన ట్యాబ్స్‌, పాఠశాలలకు ఇచ్చిన స్మార్ట్‌ టీవీలు, ఐఎఫ్‌పీ పానల్స్‌ కచ్చితంగా వినియోగించి విద్యార్థులకు బోధన చేయాలని ఆదేశించారు. దీక్షా యాప్‌, ఉచితంగా లభించే విద్యా సంబంధిత యాప్‌లను ఎలా ఉపయోగించాలని రిసోర్స్‌ పర్సన్లతో ప్రాక్టీస్‌ చేయించి ఉపాధ్యాయులకు పూర్తి అవగాహన కలిగించాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు డీవీ రమణ, రూపవతు రంగయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు ఎస్‌ఏఓగా పదోన్నతి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): తూర్పుప్రాంత విద్యుత్‌ పంపిణీ సంస్థ ఏలూరు ఆపరేషన్‌ సర్కిల్‌ పరిధిలో అక్కౌంట్స్‌ అధికారి (ఎక్స్‌పెండిచర్‌) ఆర్‌ శ్రీనివాసరావుకు పదోన్నతి లభించింది. ఆయనకు సీనియర్‌ అక్కౌంట్స్‌ అధికారిగా పదోన్నతి కల్పిస్తూ ఆ సంస్థ ఫైనాన్స్‌ డైరెక్టర్‌ డి.చంద్రం శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసరావును సంస్థ కార్పొరేట్‌ కార్యాలయంలో బీఅండ్‌ఆర్‌ ఎస్‌ఏఓగా నియమించారు. కాగా, ఏలూరు సర్కిల్‌ కార్యాలయంలో అక్కౌంట్స్‌ అధికారి (రెవెన్యూ) కె. గౌరికి అక్కౌంట్స్‌ అధికారి (ఎక్స్‌పెండిచర్‌)గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.